RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 274 | పబ్లిషర్ : కొక్కురవికుమార్ | గురువారం 20 - 8 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00


### ఓట్లు తొలగింపుపై సమరశంఖం: మంత్రి పొంగులేటి

ఖమ్మం,ఆగస్టు 19: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, ఓట్ల తొలగింపు పేరిట కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు కుట్రపూరిత రాజకీయాలకు ఒడిగడుతోందని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు నూతిసత్యనారాయణ గౌడ్, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ అనే ప్రక్రియను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీతో కలిసి భాజపా కుట్రలు చేస్తోందని మంత్రి పొంగులేటి ఆరోపించారు.

### యువత భవిష్యత్తుతో కేంద్రం చెలగాటం

న్యూఢిల్లీ, ఆగస్టు 19:దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు అందనంత భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్ఎస్ఎస్వ్య క్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జఔజ) సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# భారత్, బంగ్లాదేశ మధ్య గంగా నీటి వివాదం..


## డిసెంబర్‌తో ముగియనున్న 1996 నీటి ఒప్పందం..

### కొత్త ఒప్పందంలో "హామీ నిబంధన" కోరుతున్న బంగ్లాదేశ్..




**న్యూఢిల్లీ,ఆగస్టు 18:**భారత్, బంగ్లాదేశ్ మధ్య ఇప్పటికే తీస్తా నది వివాదం ఉద్రిక్తంగా మారగా, ఇప్పుడు గంగా నదీ జలాలపై బంగ్లాదేశ్ కన్నేసింది. 1996 నాటి గంగ జలాల ఒప్పందం 2026 డిసెంబర్‌తో ముగుస్తోంది. ఈ ఒప్పందం పునరుద్ధరణకు ముందు, కొత్త డిమాండ్ తీసుకువచ్చింది. కొత్త ఒప్పందంలో "హామీ నిబంధన"ను చేర్చాలని బంగ్లాదేశ్ డిమాండ్ చేస్తోంది. ఈ హామీ ఇస్తే వేసవి కాలంలో కూడా ఆ దేశానికి నీటి సరఫనా కొనసాగుతుంది. అవసరమైతే ఈ విషయంపై అంతర్జాతీయ వేదికను ఆశ్రయించడానికి కూడా ఢాకా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.బంగ్లాదేశ్ జలవనరుల శాఖ మంత్రి షాహిదుద్దీన్ చౌదరి అని, మంగళవారం ఢాకాలో బంగ్లాదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా అండ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ నిర్వహించిన "గంగా జల ఒప్పందం: పునః చర్చల అంశాలు" అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఈ విషయం చెప్పారు. గంగా జలాల పంపిణీ ఒప్పందంపై 1996 డిసెంబర్ 12న భారత్, బంగ్లాలు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం అప్పటి ప్రధానిహెచ్‌డీ దేవేగౌడ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాల మధ్య జరిగింది. ఈ ఒప్పందం కాలపరిమితి 30 ఏళ్లు. ఇది డిసెంబర్ 2026తో ముగుస్తోందివర్షాభావ లేదా నీటిమట్టం తక్కువగా ఉండే కాలాల్లో ఫరక్కా వద్ద లభించే గంగా నది జలాలను భారత్, బంగ్లాల మధ్య పంపిణీ చేయడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం. ఈ ఒప్పందం ఏడాది పొడవున నీటి పంపిణీకి సంబంధించింది కాదు. ప్రధానంగా జనవరి 1 నుంచి మే 31 వరకు ఉండే నీటి కొరత కాలానికి సంబంధించింది మాత్రమే.ప్రస్తుత గంగా జలాల ఒప్పందం రూపొందించిన సమయంలో ఉన్న జల పరిస్థితులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని బంగ్లాదేశ్ వాదిస్తోంది. వాతావరణ మార్పులు, అస్థిర వర్షపాతం, కరువు వంటి కారణాలతో నదీ ప్రవాహాలు మరింత అనిశ్చితంగా మారాయని పేర్కొంటోంది. కొత్త ఒప్పందంలో 'సమాచార హక్కు' నిబంధనను చేర్చాలని, అలాగే 1977 గంగా ఒప్పందంలో ఉన్నా1996 ఒప్పందంలో తొలగించిన 'హామీ నిబంధన'ను తిరిగి చేర్చాలని బంగ్లాదేశ్ కోరుతోంది. ఈనిబంధన ద్వారా దిగువన ఉన్న దేశానికి నిర్దిష్ట కనీస పరిమాణంలో నీటిని అందించే హామీ. ముఖ్యంగా కరువు పరిస్థితుల్లో నీటి లభ్యతను నిర్ధారించడమే దీని ఉద్దేశ్యం.

# డీఎంకే నేతల అవినీతి వివరాలు నా దగ్గర ఉన్నాయి : సీఎం విజయ్



చెన్నై, ఆగస్టు 19: ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని..సమయం వచ్చినప్పుడు ఆఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. ఆ ఫైల్స్ ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు.డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.

## తెలంగాణలో 7,437 పోలీస్ ఉద్యోగాలు..


# ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ..




**హైదరాబాద్,ఆగస్టు 19:**తెలంగాణ రాష్ట్రంలో పోలీసు,అనుబంధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 7,437 ఉద్యోగాల నియామక ప్రక్రియ నేటిఉదయం 8గంటల నుంచే ప్రారంభం అయింది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (టీజీపీఆర్‌బీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఈప్రక్రియకోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు. సెప్టెంబర్ 9వతేదీ సాయంత్రం 5 గంటల వరకు అప్లికేషన్లకు అవకాశం ఉంది. ఈ నియామకాల్లో పోలీసు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్), ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖ విభాగాల్లోని పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో సబ్ ఇన్‌స్పెక్టర్ (సివిల్, ఏఆర్, టీజీఎస్పీ), అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఫింగర్ ప్రింట్‌బ్యూరో), భారీ సంఖ్యలో సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఫైర్ ఫైటర్లు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, జైళ్ల శాఖలో వార్డర్లు, డిప్యూటీ జైలర్ పోస్టులు ఉన్నాయి. ముఖ్యంగా 3,697 సివిల్ కానిస్టేబుల్ ఖాళీలు ఉన్నాయి.ప్రభుత్వం ఈసారి అభ్యర్థుల వయోపరిమితిని పెంచడంతో దరఖాస్తుదారుల సంఖ్య మునుపటి కంటే భారీగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. దరఖాస్తు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకత కోసం అధికారులు ఈసారి ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేశారు. దీనికోసం అభ్యర్థులు తమ ఫోన్లలో ముందుగానే ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం పార్ట్-1, పార్ట్-2ల ద్వారా జరుగుతుంది.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

# రూ.13,041 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం..



**న్యూఢిల్లీ,ఆగస్టు 19:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించారు ఈ రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి.అలాగే బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామర్హి-సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.

# సంచలన నిర్ణయం తీసుకున్న జార్ఖండ్ ప్రభుత్వం..

### - 44 నియామక పరీక్షలు రద్దు..

జార్ఖండ్ :జార్ఖండ్ ప్రభుత్వం 2014 నుంచి నిర్వహించిన ఏకంగా 44 ప్రభుత్వ నియామక పరీక్షలను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్,టీడీపీఎల్ అనే ఏజెన్సీఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షల్లో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకలు జరిగాయనే ఆరోపణలతో ప్రభుత్వం ఈచర్య చేపట్టింది. ముఖ్యంగా జేఎస్ఎస్‌సీ-సీజీఎల్ పరీక్ష రద్దు నిర్ణయంపై తీవ్ర కలకలం రేగింది. ఈ రద్దు నిర్ణయంతో అప్పటికే ఎంపికై, వివిధ ప్రభుత్వ శాఖల్లో బాధ్యతలు స్వీకరించిన దాదాపు 2,000 మంది అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పారదర్శకం గా ఎంపికైన తమను కూడా అక్రమార్కులతో కలిపి శిక్షించడం సరికాదని, రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాంచీలోని సెక్రటేరియట్ నుంచి బిర్సా చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ వివాదం వెనుక సీఐడీచేపట్టినసమగ్ర దర్యాప్తు కీలక పాత్ర పోషించింది. కీలక నిందితుడైన అభయ్ తివారీ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేయడంతో పాటు,వివిధ పరీక్షల్లో పాస్ అవ్వడానికి రూ. 2లక్షల నుంచి రూ.70 లక్షల వరకు రేట్ చార్టులు ఉన్నట్లు అధికారులు గుర్తిం చారు. కేసులో ఇప్పటివరకు 22 మందిని అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌సమర్థిస్తూ.. నియామక వ్యవస్థపై నిరుద్యోగుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించడానికే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



# తిరగబడితే ఏమవుతుందో ఆలోచించుకోండి

## లైసెన్స్ సర్వేయర్ల ధర్నాపై ప్రభుత్వాన్ని హెచ్చరించిన హరీశ్



**హైదరాబాద్,ఆగస్టు 19:** తమ హక్కుల కోసం 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లు ధర్నా చేస్తే వాళ్లను పశువుల్లా ఈడ్చుకెళ్లి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం దారుణం అని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. బీటెక్, ఎంటెక్, సివిల్ ఇంజనీరింగ్ లాంటి ఉన్నత చదువులు చదివిన యువశక్తిని ఉద్దేశించి ఐఏఎస్ అధికారి లోకేశ్ కుమార్ అత్యంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం దుర్మార్గం అని, తమ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన సర్వేయర్లను ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఏది ఉంటే దానితో కొట్టేవారు అని లోకేశ్ మాట్లాడటం ఈ ప్రభుత్వ అహంకారానికి, అణచివేతకు నిదర్శనం అన్నారు. తెలంగాణ భవన్‌లో లైసెన్స్ సర్వేయర్లతో సమావేశమైన మాజీ మంత్రి హరీశ్ రావు ఈ సందర్భంగా మాట్లాడారు. తిరగబడితే ఏమవుతుందో ఆలోచించుకోండి: విద్యార్థులు, యువకులు తిరగబడితే మొన్నఢిల్లీలో ఏమైందో దేశం మొత్తం చూసిందని వాళ్ల దెబ్బకు కేంద్ర మంత్రే రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పిల్లలే కదా అని చిన్నచూపు చూస్తే వాళ్లు చిచ్చరపిడుగులై వ్యవస్థలనే కదిలించారు. ఇప్పుడు ఈ 6,000 మంది లైసెన్స్ సర్వేయర్లు, వారి వెనకున్న 6,000 కుటుంబాలు ఒక శక్తిగా మారి తిరగబడితే ఏమవు తుందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఆలోచించుకోవా లన్నారు. యువత తిరగబడే పరిస్థితి రాకముందే, వెంటనే సర్వేయర్లను పిలిచి మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. అరెస్టు చేసి కనీసం అన్నం కూడా పెట్టకుండా హింసించడం దారుణం అని మీరు హరీశ్ రావు దగ్గరికి, బీఆర్ఎస్ నాయకుల దగ్గరికి ఎందుకు వెళ్తున్నారు? అని సర్వేయర్లను ప్రభుత్వం బెదిరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఈగోలు ముఖ్యమా? ప్రజా సమస్యలు ముఖ్యమా? ప్రభుత్వం సమస్యలను పట్టించుకోనప్పుడే ప్రజలు ప్రతిపక్షం దగ్గరికి వస్తారు, అదే ప్రజాస్వామ్య స్ఫూర్తి. కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వ మెడలు వంచడానికే ప్రతిపక్షంగా మేమున్నాం. సీఎంఓ అధికారుల తీరు చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట..

## - అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి.

## - పిఎసి సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క.





నిజామాబాద్ ఆగస్టు 19 ( ప్రజాగళం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పిఎసి సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల ఎంకే గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క తో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు ముందుండాలని ఆమె అన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి కమిటీలను మరింత క్రియాశీలం చేసి ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని అన్నారు. పార్టీ కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముకని ఆయన అన్నారు. పార్టీని గ్రామస్థాయి నుండి కొరకు జిల్లా స్థాయి వరకు పటిష్టంగా నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో పార్టీ సశీస్థ గత నిర్మాణాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీకి సంబంధించిన ప్రతి ఒక్కరూ ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ వారికి సేవలు అందించాలన్నారు.ఈ సమావేశంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, ఎమ్మెల్యే మదన్ మోహన్, సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, యూసుఫ్ అలీ, కాసుల బాలరాజ్, అరికెలనర్సారెడ్డి , ఆకుల లలిత, కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, కేశ వేణు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఉద్రిక్తత..తేజస్వి యాదవ్ అరెస్ట్



**లక్నో,ఆగస్టు 19:**విద్యార్థులకు మద్దతుగా, పేపర్ లీక్ లను వ్యతిరేకిస్తూ బీహార్ ప్రతిపక్ష నేత ఆర్జేడీ అధినేత తేజస్వి యాదవ్ బుధవారం రాజ్‌భవన్ మార్చ్ కు పిలుపునిచ్చారు. రాజ్ భవన్ వైపు దూసుకొస్తున్న ఆర్జేడీ శ్రేణులపై పోలీసులు జల ఫిరంగులతో దాడి చేశారు. ఆ తర్వాత తేజస్వి యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్ యువత చైతన్యం పొందిందని, ఈ తరహా ఉద్యమాలను ఎవరూ ఆపలేరని బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. సివాన్ జిల్లాలో గత నెలలో విద్యార్థులనిరసనలపైకి ఏకే-47తో కానిస్టేబుల్ కాల్పులు జరిపిన ఘటనకు నిరసనగా ఆర్జేడీ ఈ మార్చ్ చేపట్టింది.

# సంపాదకీయం

## స్వశక్తితో శత్రుదేశాలకు చెక్

ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వశక్తి పెంచుకోవడంపై భారత్ దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సైన్యానికి అవసరమైన అత్యాధునిక ఆయుధాలను తయారు చేస్తోంది. ఇటీవల కేంద్రం బడ్జెట్‌ను కూడా లక్ష కోట్లు అదనంగా కేటాయించింది. మరోవైపు అత్యవసర పరిస్థితిలో విమానాలు ఎక్కడైనా దిగేందుకు వీలుగా జాతీయ రహదారులను నిర్మిస్తోంది. నరేంద్రమోదీ స్టైలే వేరు.. ఎవడికి ఎక్కడ చెక్ పెట్టాలో.. ఎవరిని ఎలా అణచివేయాలో ఆయనకు తెలిసినంత ఎవరికీ తెలియదు. దేశం కోసం ఆయన ఏమైనా చేస్తారు. దేశం ఫస్ట్ నినాదాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తారు. తనను ద్వేషించినా, ధూషించినా పట్టించుకోరు. సంపాదించాలనే యావ లేని వ్యక్తి. గతంలో చైనాకు లొంగిపోయాడని కాంగ్రెస్ మోదీపై ఆరోపణలు చేసింది. ఇక అంబానీ అదానీకి దోచి పెడుతున్నాడని ఆరోపిస్తోంది. గతంలో రఫేల్ కొనుగోలుపైనా రాద్ధాంతం చేసింది కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అంటే 2014కు ముందు ఈశాన్యరాష్ట్రం ఉగ్రవాదం, వేర్పాటువాదం, సదుపాయాల లేమి. అభివృద్ధి రాహిత్యం వంటి సమస్యలు ఉండేవి. ఇక వేర్పాటు వాదం బలంగా ఉండేది. బోడోలాండ్, మణిపూర్‌లో ఉగ్రవాద సంస్థలు పనిచేయడం జరిగేది. మోదీ వచ్చాక ఆయన దేశ సరిహద్దును ఒక వంతెనగా మార్చారు. ఆగ్నేయాసియా దేశాలకు రాకపోకలు సాగించడానికి, సంబంధాలు మెరుగుపరచడం, ఇచ్చిపుచ్చుకోవడానికి ఈశాన్య భారత్‌ను బ్రిడ్జిగా చూశారు. ఇదే సమయంలో ఈశాన్య రాష్ట్రాల్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, రైలు మార్గాలు నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న వేర్పాటు వాదం తొలిపోయేలా చేశారు. ఇక మన దేశంలో మనపైనే బాంబులు కురిపించిన ప్రాంతం..సియాచెన్? కశ్మీర్‌కు 2 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న ద్వీపం. గతంలో దీనిపై చైనా ఆధిపత్యం చెలాయించింది. బెదిరిస్తూ.. వాడుకుంది. మొజాంబిక్ ఛానల్‌కు కీలకమైన సియాచెల్స్‌లో ఇప్పుడు మోదీ చక్రం తిప్పబోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సియాచెన్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రకటించారు. అక్కడ నావీ బేస్ ఏర్పాటు చేయబోతున్నారు. భారత్ ఆర్థికసాయంతో గృహ నిర్మాణం, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. మొజాంబిక్ ఛానెల్ వైపు చైనా షిప్పింగ్ రాకపోకలను గమనించేలా భారత నేవీ బేస్ ఏర్పాటు అవుతుంది. గతంలో చైనా బెదిరింపులు విఫలమైన నేపథ్యంలో ఈ అడుగు వ్యూహాత్మకం. చైనా భారత చుట్టూ నౌకల మోహర్ వేస్తుంటే, సియాచెన్ బేస్ దాని ఆధిపత్యాన్ని ఎదుర్కొంటుంది. ఇది హిందూ మహాసముద్రంలో భారత పత్రిక స్థిరపడుతుందన్న సంకేతం. మోదీ దీర్ఘకాలిక దృష్టితో ఆర్థిక సహాయం ద్వారా మిత్రత్వాలు పెంచుకుంటూ, రక్షణ ప్రాంగణాన్ని బలోపేతం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇండో?పసిఫిక్ ప్రాంతంలో భారత ఆధిపత్యం పెరుగుతుందిమూడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన రహదారులపై విమానాల ల్యాండింగ్ విజయవంతంగా నిర్వహించింది. తాజాగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అస్సాం మొరాన్‌లో ఎన్‌హెచ్ ?127పై యుద్ధ విమానాల ల్యాండింగ్ ట్రయల్స్ విజయవంతం చేసింది. ఈశాన్య భారతదేశంలో మొదటి ఈఎల్ఎఫ్‌గా, సుఖోయ్, రాఫెల్ వంటి యుద్ధ విమానాలు ఇక్కడ నిలిచే సామర్థ్యం ప్రదర్శించాయి. ఇది దేశ రక్షణ వ్యవస్థకు కీలకం. యుద్ధ సమయంలో ఎయిర్‌స్ట్రిప్‌లు దెబ్బతిన్నప్పుడు హైవేలను రన్‌వేలుగా దిగడానికి వీలుగా నిర్మించారు. అస్సాం 4.2 కి.మీ. భాగం 4?లేన్ రూపంలో నిర్మించారు. ప్రభుత్వ భవనాలు, సైనిక కార్యకలాపాలకు ఉపయోగపడుతుంది. ప్రధాని మోదీ నేరుగా హైవేపై ల్యాండ్ చేసి ప్రారంభించనున్నారు. ఈశాన్య రాజకీయ, వ్యూహాత్మక కేంద్రం. చైనా, మయన్మార్ సరిహద్దుల సమీపంలో ఈ ఈఎల్ఎఫ్ యుద్ధ సామర్థ్యాన్ని పెంచుతుంది. విపత్తు సమయంలో రిలీఫ్ పనులకు కూడా ఉపయోగపడుతుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధునికీకరణలో ఇదో మైలురాయి. భారతదేశంలో 10కిపైగా ఈఎల్ఎఫ్‌లు రానున్నాయి. ఈశాన్యలో మొదటిది మొరాన్. స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసి ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడుతుంది. చైనా ప్రపంచ బౌద్ధులను తన వలయంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తోంది. మోదీ దీనికి సమర్థవంతమైన సమాధానం ఇచ్చారు. ఈశాన్యాన్ని గ్లోబల్ బౌద్ధ టూరిజం కేంద్రంగా మార్చి, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలతో భాగస్వామ్యం పెంచారు. రహదారుల అభివృద్ధి, పర్యాటక ఆహ్వానం ద్వారా ఆర్థిక ఉత్తేజనం, భద్రతా స్థిరత్వం సాధించారు. మోదీ చదరంగం ఈశాన్యాన్ని సమస్యా ప్రాంతం నుంచి అవకాశ కేంద్రంగా మార్చింది. టూరిజం ఆదాయం, ఉపాధి అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాలు బలపడటం ద్వారా దేశ ఐక్యత బలపడింది. ఇది కేవలం ప్రాంతీయ మార్పు కాదు గ్లోబల్ డిప్లొమసీలో భారత్ ఆధిక్యానికి ముఖ్య రక్షణ. రఫెల్, సుఖోయ్‌వంటి భారీ విమానాలకు సరిపోతుంది. ఈ నిర్మాణంతో పొరుగున ఉన్న చైనా, బంగ్లాదేశ్‌తో యుద్ధం వస్తే ఇక్కడి నుంచే యుద్ధ విమానాలను పంపే అవకాశం కూడా ఉంటుంది. దీంతో శత్రుదేశాల్లో వణుకు మొదలైంది.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

## బోధన్ పట్టణంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వ వేడుకలు....

### ఫొటో గ్రాఫి ఆవిష్కరణతో ప్రపంచ వ్యాప్తంగా చిత్ర కళారంగంలో విప్లవం ప్రారంభమైంది...పలు వురు ఫొటో,వీడియో గ్రాఫి ప్రతినిధులు వెల్లడి...




**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 19:(ప్రజా గళం)**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ పట్టణంలో బుధవారం ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఘనంగా వేడుకలు నిర్వహించారు .బోధన్ ఫోటో అలాగే వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఫోటో గ్రాఫర్లు,వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసే పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి అన్నదానం, నీటి పంపిణీ చేపట్టారు. ఫోటోగ్రఫీ రంగంలో సేవలంది స్తున్న వారిని పలువురు అభినందించారు. ఈ సందర్భం గా పలువురు ఫోటో గ్రాఫర్ ప్రతినిధులు మాట్లాడుతూ,ప్రతి సంవ త్సరం ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినో త్సవాన్ని నిర్వహిస్తారు అని తెలిపారు. 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం డాగ్యయేలటైప్ విధానాన్ని ప్రక టించడం ఫోటోగ్రఫీ చరిత్రలో ఒక మైలురాయి అని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణతో ప్రపంచ వ్యాప్తంగా చిత్ర కళారంగంలో విప్లవం ప్రారంభమైంది అని వారు స్పష్టం చేశారు. 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం (దాగురె టైపే)విధానాన్ని అధికారికంగా ప్రకటించింది అని అన్నా రు.(లౌస్ దాగుర్రే)ఈ పద్ధతిని అభివృద్ధి చేశారని వివరించారు. ఆ తర్వాత ఫోటోగ్రఫీ ప్రపంచవ్యాప్తంగా విజ్ఞన,కళా,సమాచార రంగాలలో కీలక పాత్ర పోషిస్తోంది అని వారు స్పష్టం చేశారు. కెమెరా ద్వారా క్షణాలను అందమైన జ్ఞాపకాలుగా మలుస్తున్న ప్రతి ఫోటోగ్రాఫర్ కు ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫి పట్టణ అధ్యక్షుడు మురళి కటికల,ఉప అధ్యక్షులు శంకు గణేష్,సెక్రెటరీ అనీల్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ ఎర్ర శ్రీకాంత్,మల్లెపూల భాస్కర్,క్యాషియర్ కె. ఉమాకాంత్,ఎ.మధు,గౌరవ అధ్యక్షులు జి.అనీల్ గౌడ్,బి.ప్రభాకర్,కె.అశోక్,ఎ. పాండు.తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మంగళ్ పాడ్ లో ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు....

### బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్....గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు అనగోని అరుణ్ కుమార్ గౌడ్ వెల్లడి...





**ఎడపల్లి,ఆగస్టు 19:(ప్రజా గళం)**ఎడపల్లి మండలం మంగళ్ పాడ్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనం గా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాస్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు అనగోని అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి,బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ, ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు,సేవలను నిరంతరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మొఘల్, కుతుబ్‌షాహీ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలను,బహుజనులను ఏకం చేసి పాపన్న గౌడ్ సైన్యాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పాపన్న గౌడ్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముం దుకు సాగాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం ఉపాధ్యక్షుడు విట్ల సాయి కిరణ్ గౌడ్,క్యాషి యర్ దుద్దెడ సాయికృష్ణ గౌడ్,కార్యదర్శి చేపూర్ రవీందర్ గౌడ్, సురేష్ గౌడ్,పెద్ద కొమురి గౌడ్,సిహెచ్ నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తలారి తిరుపతి మరణం పోలీస్ శాఖకు తీరని లోటు

### - కుటుంబసభ్యులను ఓదార్చిన పోలీస్ కమిషనర్ - అంత్యక్రియలకు హాజరై, నివాళులర్పించిన సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 19 (ప్రజా గళం )**పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తలారి తిరుపతి గుండెపోటుతో మృతి మృతి చెందడం పోలీస్ శాఖకు తీరని లోటని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. తలారి తిరుపతి మృతి పోలీసు శాఖను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెంజల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న తలారి తిరుపతి , హెడ్ కానిస్టేబుల్ : 1549(ప్రస్తుతం ఆర్మూర్ ఎ.సి.పికార్యాలయంలో విధులు ) నిర్వహిస్తున్నారు. తలారి తిరుపతి మంగళవారం ఆకస్మికంగా గుండెపోటుకు గురై మృతి చెందారు. ఆయన మృతి పట్ల పోలీస్ శాఖలో విషాదం నింపింది. తలారి తిరుపతి అంత్యక్రియలు బుధవారం ఆర్మూర్ లో నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తలారి తిరుపతి పార్థివదేహానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి బాధను పంచుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఓదార్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తలారి తిరుపతి మృతి పోలీస్ శాఖకు తీరని లోటని , ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. అంత్యక్రియలలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రెంజల్ ఎస్సై ఎం గంగాధర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకిల్ పాషా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందుత్వ ముద్ర కోసం భూమన..!



తిరుపతి,: ఆధ్యాత్మిక నగరి తిరుపతి రాజకీయాలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. అయితే, గత కొంతకాలంగా వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తనపై ఉన్న 'హిందూ వ్యతిరేకి' ముద్రను చెరిపేసుకునేందుకు భూమన వేస్తున్న అడుగులు, తాజాగా జరిగిన ఒక ముస్లిం దంపతుల మత మార్పిడి ఉదంతం రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. తిరుపతికి చెందిన యాలమూరి శ్రీనివాస్‌రెడ్డి, పుష్ప దంపతులు ఉపాధి కోసం సుమారు 27 ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ఉన్న కాలంలో వారు ఇస్లాం మతాన్ని స్వీకరించి, తమ పేర్లను అబ్దుల్లా, అమీనాగా మార్చుకున్నారు. అన్ని అధికారిక పత్రాల్లోనూ అవే పేర్లతో కొనసాగారు. 2015లో భారతదేశానికి తిరిగి వచ్చిన వీరు తిరుపతి లోని పెద్దకాపు వీధిలో నివాసం ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకు న్న భూమన కరుణాకర్ రెడ్డి, స్వయంగా వారి ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలు జరిపారు. హిందూ ధర్మం విశిష్టతను వారికి వివరించి, తిరిగి స్వధర్మానికి రావాలని ప్రేరేపించారు. ఫలితంగా, భూమన నివాసంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆదంపతులు తిరిగి హిందూ మతాన్ని స్వీకరించారు. అబ్దుల్లా మళ్ళీ శ్రీనివాస్‌రెడ్డిగా, అమీనా పుష్పగా తమ మూలాల్లోకి వచ్చారు. వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భూమనపై ప్రత్యర్థులు మొదటి నుంచీ ఒకే రకమైన దాడి చేస్తున్నారు. ఆయన నాస్తికుడని, దేవుడిని నమ్మరని, లోలోపల క్రైస్తవ మతాన్ని ప్రోత్సహిస్తారని రాజకీయ విమర్శలు నిత్యం వినిపిస్తుంటాయి. ముఖ్యంగా టీటీడీచైర్మన్‌గా ఉన్న సమయంలోనూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి తీసుకురావడం ద్వారా తనపై ఉన్న వ్యతిరేక ప్రచారానికి భూమన గట్టి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారని విశ్లేష కులు భావిస్తు న్నారు. భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒక కీలకనిర్ణయం తీసుకున్నారు. తిరుమల ఆస్థాన మండపంలో 90 మంది పీఠాధిపతులు, మఠాధిపతులతో నిర్వహిం చిన వేద విద్వత్ సదస్సులో ఒక తీర్మానం చేశారు. ఇతర మతాల నుంచి హిందూ మతం లోకి రావాలనుకునే వారికి తిరుమల శ్రీవారి సన్నిధినే వేదికగా చేయాలని, శ్రీవారే వారికి దిక్సూచి కావాలని ఆయన సంకల్పించారు.

## జాన్కంపేట్ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడుగా చిలుక నారాయణ ఏకగ్రీవ ఎన్నిక....



**ఎడపల్లి,ఆగస్టు 19:(ప్రజా గళం)**ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ సీనియర్ సిటిజ న్స్ ఫోరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాన్కంపేట్ లో సీనియర్ సిటిజన్ ఫోరం కార్యవర్గం ఎన్నిక ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లోగ్రామ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడుగా చిలుక నారాయణ,ఉపాధ్యక్షుడుగా సయ్యద్ అహ్మద్ అలీ,కార్యదర్శిగా మిద్దె చిన్నయ్య,జాయింట్ సెక్రటరీగా రాజలింగం,కోశాధికారిగా జిన్న రాజేశంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలాగే సలహాదారులుగా లింగం, ఎండి. జహీరుద్దీన్,ని .లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బండారి లక్ష్మణ్,పి.రాజారెడ్డి, చిక్కెల సుదర్శన్,గుడాల అబ్బయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగాఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..సీనియర్ సిటిజన్ల సంక్షేమం,వారి హక్కుల పరిరక్షణ,సమస్యల పరిష్కా రం కోసం సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామం లోని వృద్ధుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వారికి అవసరమైన సహాయ సహకా రాలు అందించేందుకు ఫోరం కృషి చేస్తుందని పేర్కొ న్నారు.

## నేడు సీఎం చేతుల మీదుగా హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ..

### - గౌడ సోదరులు,గీతా కార్మికులు పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజవంతం చేయాలి...బోధన్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పి.గంగాధర్ గౌడ్ పిలుపు...

**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 17:(ప్రజా గళం)**నిజామాబాద్ జిల్లా అలాగే బోధన్ డివిజన్ కల్లుగీత కార్మికులకులు,గౌడ సోదరులు ఈ నెల 18న మంగళ వారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ మీద బహుజన విప్లవకారుడు,పోరాటయోధుడు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది అని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గౌడ సోదరులు గీతా కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాల ని బోధన్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పి.గంగాధర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజి పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గౌడ సోదరులు ఈ కార్యక్ర మానికి విచ్చేసి విజయవంతం చేయాలని అయన కోరారు. తెలంగాణ వచ్చిన పదేళ్ల కాలం నుండి రాష్ట్ర వ్యాప్త గౌడ సోదరులు,గీతా కార్మికులు హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద పాపన్న గౌడ్ విగ్రహం ఉండాలని ప్రభుత్వాలకు విన్నవించడం జరిగింది అని,ఇప్పుడు మన కళ,కోరిక నెరవేరబోతున్న సమయంలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యతమనంద రిపై ఉన్నదని అన్నారు. తెలంగాణ టాడీ ట్యాపర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ యం.చంద్రశేఖర్ గౌడ్ఆదేశాల ప్రకారం కార్యక్రమానికి అందరు పెద్ద ఎత్తునత రలిరావాలని పి.గంగాధర్ గౌడ్ కోరారు.

## నెట్టింట 3డీ కార్టూన్ ఫీవర్!

సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుంటే.. ఒకదాని తర్వాత ఒకటి 3డీ ముఖాలు, క్యారెక్టర్లు కనిపిస్తున్నాయా? పెద్ద తల, చిలిపి కళ్లతో నవ్వుతున్న ఫొటోలు చూడగానే.. కార్టూన్ సినిమా పోస్టర్‌లా అనిపిస్తున్నాయా? అయితే, మీరు ఇప్పటికే మొదలైన కొత్త ట్రెండ్ జోన్‌లో ఉన్నారు! ఎందుకంటే.. ఇప్పుడు అందరూ తమ సెల్ఫీలను సినిమా లుక్‌లోకి మార్చుకుంటున్నారు. ఆ ట్రాన్స్‌ఫర్మేషన్ వెనుక ఉన్న మాయాజాలం.. గూగుల్ జెమినీ నానో బనానా ప్రో! ఇది ఫొటోను సాధారణ ఫిల్టర్‌లా మార్చదు.. పూర్తిగా కొత్తదానిలా క్రియేట్ చేస్తుంది. అందుకే ఫొటోలోని ముఖం, భావం, లైటింగ్ అన్నీ రియలిస్టిక్‌గా కనిస్తాయి. దానికితోడు చిలిపిగా, పిక్సర్ స్టయిల్‌లో ఆకట్టుకుంటాయి. ఇలాంటివే ఇప్పుడు ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ట్రెండ్‌ని ఇప్పటికే పలువురు ఏఐ క్రియేటర్లు ట్రై చేశారు. సింపుల్‌గా.. '3డీ క్యారికేచర్ లుక్‌లో, పెద్ద తలతో, చిలిపి ముఖ కవళికలతో ఫొటో కావాలి' అని ప్రాంప్ట్ చేస్తే సరిపోతుంది. మీకు కావాల్సిన క్యారెక్టర్ మీ కళ్ల ముందు వాలిపోతుంది. ఇందులో ఆశ్చర్యపడి పోవడానికి ఏం లేదు. జెమినీ మోడల్ తన క్రియేటివ్ జీనియస్ ఎప్రోచ్‌తో ఇదంతా చేస్తున్నది. ఫొటోను ఎక్కడా ఎడిట్ చేయదు.. కొత్తగా ప్రొడ్యూస్ చేసి ఇస్తుంది. మాటలతో, ఎమోషన్‌తో, బ్యాక్‌డ్రాప్‌తో అన్నీ మీరు కోరినట్టుగా ఇచ్చేస్తుంది. ఉదాహరణకు.. 'పారిస్ సన్‌సెట్‌లో నా 3డీ ఫొటో కావాలి' అని చెబితే.. ఆ సన్నివేశం, ఆ లైటింగ్ అన్నిటినీ ఫొటోలో జొప్పిస్తుంది.

## ఆడవాళ్లే అంటిపెట్టుకొని!

ఉద్యోగాల్లో మహిళలు స్థిరపడటం కష్టమని, వారు త్వరగా సంస్థను వదిలి వెళ్లిపోతారని కార్పొరేట్ వర్గాలు భావిస్తుంటాయి. అందుకే, మహిళా ఉద్యోగులపై పెట్టుబడి పెట్టడానికి అనాసక్తి చూపిస్తాయి. కానీ, వాస్తవ పరిస్థితులు, సంఖ్యలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఉద్యోగాన్ని,సంస్థను అంటిపెట్టుకొని ఉండటంలో మహిళలే ముం దున్నట్లు తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. పురుషులతో పోలిస్తే.. ఆడవాళ్లే 36 శాతం ఎక్కువకాలం ఒకే సంస్థలో కొనసాగుతున్నట్లు వెల్లడైంది. ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ 'సాలరీ సే'.. అధ్యయనం ఈ విష యాన్ని బయటపెట్టింది. ఇందుకోసం సుమారు 47,800 ఈపీఎఫ్‌వో రికార్డులను విశ్లేషించింది.

ఈ సందర్భంగా విడుదల చేసిన నివేదిక లో.. అనేక ఆసక్తికరమైన అంశాలను వెల్లడించింది. మహిళలు సగటు న 10.6 నెలలు ఒకే ఉద్యోగంలో కొనసాగుతున్నట్లు అధ్యయనంలో తేలింది. ఈ విషయంలో పురుషులు కేవలం 7.8 నెలలు మాత్రమే కొనసాగుతున్నారట. ఇక ఉద్యోగంలో చేరిన మొదటి ఆరు నెలల్లోనే రాజీనామా చేసేవారిలో మాత్రం పురుషులే ముందున్నారు. దాదాపు 44శాతం మంది.. తొలి దశలోనే సంస్థను వదిలేస్తున్నారు. అదే మ హిళల్లో 36శాతం మంది కొత్త ఉద్యోగాలను వెతుక్కుంటున్నారట. దీనిని బట్టి మహిళలు ఉద్యోగంలో ఎక్కువ స్థిరత్వాన్ని ప్రదర్శిస్తున్నారని అర్థమవుతున్నది.

# పేదల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**- కళ్యాణ లక్ష్మి చెక్ తో పాటు తులం బంగారం తక్షణమే ఇవ్వాలి - ఈ ప్రభుత్వం పాలనలో పూర్తిగా వైఫల్యం చెందింది - మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలే అందుకు నిదర్శనం**

**- మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**నిజామాబాద్ ఆగస్టు 17 (ప్రజా గళం ప్రతినిధి )**నిరుపేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని అవలంబిస్తుందని మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆక్షేపించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వశీ కళ్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రశాంత్ రెడ్డి ప్రసంగించారు. అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళలతో కలిసి తహసీల్దార్ కు అందజేశారు. పేదింటి ఆడబిడ్డల వివాహ భారం తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకాలు గత పదేళ్లుగా విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం వారి అనుకూలమైన వ్యక్తి తో కోర్టులో కేసు వేయించి ఈ పథకాన్ని రద్దు చేయాలన్న కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా "ఈ పథకాలను కొనసాగిస్తామని ప్రభుత్వం కోర్టులో స్పష్టమైన అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు. వచ్చే విచారణలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల వివాహాలకు దాదాపు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించిన కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. కళ్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న ప్రతి అర్హురాలికి ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మంది, ఈ ప్రభుత్వం వచ్చాక వివాహాలు చేసుకుని అర్హత పొందిన మరో 4,500 మందితో కలిపి దాదాపు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాల్సి ఉ ందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి ఓట్లు తీసుకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే" అని విమర్శించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చి, అనేక మంది రైతులకు ఇంకా పూర్తి ప్రయోజనం అందలేదని, ఎకరానికి ?15,000 రైతు భరోసా హామీని అమలు చేయాలని, రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో గృహ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం మొత్తం భూములు దోచుకుంటుంటే ఇక్కడ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ కార్యకర్తలు పంచుకొని దోచుకుంటానున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి డబ్బులు దోచుకోవడం పై శ్రద్ధ పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అనడానికి మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో అధికార పార్టీకి చెందిన నాయకులు, పైరవీకారుల జోక్యం పెరిగిందని విమర్శించారు. నియోజకవర్గాల్లో ఇసుక, మొరం, గుట్టలు వంటి సహజ వనరుల దుర్వినియోగం జరుగుతోందని వేముల ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాలి తప్ప, రాజకీయ పైరవీలకు వేదికలుగా మారకూడదని స్పష్టం చేశారు. పేదల హక్కులు అడిగితే లాఠీచార్జ్ చేయడం సరికాదని, కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టారని వేముల అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి. కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాల కొనసాగింపుపై అఫిడవిట్ దాఖలు చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందించాలన్నారు. పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల హామీలను అమలు చేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి సహా పేదల హక్కులను కాపాడే వరకు పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో యశోద హాస్పిటల్ రోబోటిక్ ఆర్థో ప్రత్యేక కన్సల్టెన్సీ

**- డాక్టర్ సుఖేష్ రావు**




**ఆర్మూర్ ఆగస్టు 18 (ప్రజగళం)**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో యశోద ఆసుపత్రి రోబోటిక్ ఆర్థోపెడిక్ వైద్యాన్ని ప్రత్యేక కన్సల్టెన్సీ అందుబాటులోకి తెచ్చామని ప్రముఖ యశోద ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ సుఖేష్ రావు తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థోపెడిక్ వైద్యాన్ని అందించేందుకు యశోద ఆసుపత్రి ముందుకు వచ్చిందన్నారు. ప్రతి నెల మూడో బుధవారం పట్టణంలోని అపర్ణ హాస్పిటల్లో ఆర్థోపెడిక్ వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఆర్థోపెడిక్ సంబంధించి మోకాలు చెప్పే మార్పిడి కాలు చేతులు విరిగిన వాటికి సంబంధించి శాస్త్ర చికిత్స పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థోపెడిక్ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థోపెడిక్ సంబంధించి మోకాలు చిప్పే మార్పిడి కాలు చేతులు విరిగిన వాటికి సంబంధించి శాస్త్ర చికిత్స పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థోపెడిక్ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సాలూర మండలంలో ఘనంగా నుడా చైర్మన్ కేశ వేణు జన్మదిన వేడుకలు....

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కుర్మ సంఘం ప్రతినిధులు....**





**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 19:(ప్రజా గళం)**బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు,నిజామాబాద్ నూడా చైర్మన్ కేశ వేణు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేశ వేణు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మందరన్న సర్పంచ్ రావుబా గంగాధర్,సహకార సంఘం అధ్యక్షులు దేవరావు,మండల అధ్యక్షులు మేడి రవి,సాలూర మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సతీష్,విలేకరి శంకర్,గంగన్న,శివ రాజ్, అంబాదాస్ ,శ్రీను,రాజు ,వీరేశం, మారుతి,మహేష్, కోతి రాజు,సురేష్,రామ్ గౌండ,సాయిలు,గంగాధర్, మహేష్,కాజా తదితర కురుమ కుల బాంధవులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంత సంరక్షణ కోసం సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా**




**నిజామాబాద్, ఆగస్టు 19 ( ప్రజాగళం ప్రతినిధి )**జిల్లాలో అటవీ ప్రాంత సంరక్షణ కోసం వివిధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, అటవీ భూముల ఆక్రమణల నిరోధం, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ శాఖ అధికారులు, సిబ్బందిపై దాడులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేపట్టడం, వనమహోత్సవం కింద విరివిగా మొక్కలు నాటడం, జల సంరక్షణ కార్యక్రమాల అమలు, వాల్టా చట్టం అమలు, అనువైన అటవీ ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం తదితర అంశాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో అటవీ శాఖపరంగా నెలకొని ఉన్న పరిస్థితుల గురించి జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ పాటిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో 20 శాతానికి పైగా 86947.11 హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉ ందని తెలిపారు. అయితే, సిరికొండ, కమ్మర్పల్లి, కాల్పోల్ తండా, డీ.బీ.తండా, చందూర్ తదితర ప్రాంతాలలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, కబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల తోడ్పాటు అవసరం ఉందని అన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, అటవీ ప్రాంత సంరక్షణకు ఆయా శాఖలు ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు తప్పకుండా తగిన సహకారం అందించేలా చూస్తామన్నారు. అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చట్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి ఆయా గ్రామాలలో విరివిగా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టాలని, చిరుతలు, ఇతర వన్యప్రాణులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్న చోట వాహనాల వేగాన్ని నియంత్రించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అటవీ సంపద పరిరక్షణ కోసం జిల్లాలో అవసరమైన సరిహద్దు ప్రదేశాలలో చెక్ పోస్టుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జల సంరక్షణ, భూగర్భ



జల వనరుల పెంపు కోసం అటవీ ప్రాంతాలలో చెక్ డ్యాంలను నాణ్యతతో నిర్మించాలని, వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఆర్మూర్ నగర వాటిక, నిజామాబాద్ లోని ఖిల్లా, నందిపేట లోని ఎస్సారెస్పి బ్యాక్ వాటర్ ఏరియా, అంకాపూర్ లోని మోడల్ స్కూల్ తదితర చోట్ల అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, ట్రైనీ ఆర్డీఓ సందీప్, ఏ.సీ.పీలు ప్రకాశ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, అటవీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎడపల్లి సహకార సంఘంలో రూ: 30 లక్షల నిధులు దుర్వినియోగం చేసిన సేల్స్ మెన్లు....

**- రికవరికి చర్యలు తీసుకోవాలని జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు అధికారుల కు వినతిపత్రం అందజేత....సొసైటీ కార్యదర్శి రాజా రాం వెల్లడి....**







**ఎడపల్లి,ఆగస్టు 19: (ప్రజా గళం)**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం లో సుమారు 30 లక్షల రూపా యల నిధులు దుర్వినియోగం జరిగింది. ఈ నిధుల దుర్విని యోగం విషయం ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. గత మార్చి నెలలో నిర్వహించిన ఆడిట్ లో వెలుగు చూడగా, నిదుల దుర్వినియోగానికి పాల్పడ్డ ముగ్గురు సెల్స్ మెన్ లపై నిదులను రికవరీకి చర్యలు తీసుకోవాలి అని కోరుతూ మంగళవారం జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధికారు లకు సింగిల్ విండోచైర్మన్ పోల మల్కారెడ్డి,విండో కార్యదర్శి రాజారాంలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎడపల్లి సహకార సంఘం కార్యదర్శి రాజారాం నిధులు దుర్వినియోగం అయిన విషయాన్నీ విలేకరులకు తెలిపారు ఎడపల్లి సింగిల్ విండో పరిధిలోని ఎడపల్లి తోపాటు ఠాణాకలాన్, కుర్నాపల్లి, గ్రామాలలో మూడు ఎరువుల విక్రయ కేంద్రాలున్నా యి. వీటిలో ముగ్గురు ఎరువులు సేల్స్ మెన్ లు గా పని చేస్తారని తెలిపారు. అయితే ఎడపల్లి ఎరువుల కేంద్రంలో సేల్స్ మెన్ గా పనిచేస్తున్న వ్యక్తి సుమారు 25 లక్షలు రూపాయలకు పైగా తన సొంతాని కి వాడుకోగా,ఠాణాకలాన్ ఎరువుల విక్రయ కేంద్రంలో పనిచేసే సేల్స్ మెన్ 3.50 లక్షలు,కుర్నాపల్లి ఎరువుల కొనుగోలు కేంద్రంలో పనిచేసే సేల్స్ మెన్ 2 లక్షల 18 వేలు ఫర్టిలైజర్ విక్రయించి డబ్బులు తమ సొంతానికి వాడుకున్నారని మార్చి నెలలో అధికారులు నిర్వహిం చిన ఆడిట్ లెక్కల్లో బయట పడినట్లు కార్యదర్శి రాజా రాం తెలిపారు. అయితే కుర్నాపల్లి ఎరువుల విక్రయ సేల్స్ మెన్ తాను వాడుకున్న డబ్బులు సహకార సంఘానికి చెల్లించడం జరిగిందని అయన చెప్పారు. ఎరువులు విక్రయం ద్వారా వచ్చిన డబ్బులను వీరు సింగిల్ విండో ఖాతాలో జమచేయలేదు అని,గత కొంత కాలంగా సెల్స్ మెన్ లు ఇదే తంతు కొనసాగిస్తుండగా ఇప్పటివరకు ముగ్గురు సేల్స్ మెన్ లు కలిపి సుమారు 30 లక్షల రూపాయల వరకు చేరింది. ఇటీవల అధికారు లు ఇటీవల నిర్వహించిన ఆడిట్ లెక్కల్లో తేలినట్లు సొసైటీ కార్యదర్శి రాజారాం తెలిపారు. ఈ సందర్భంగా నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సేల్స్ మెన్ లపై చర్యలు తీసుకుని నిధులు రికవరీ చేయాలని జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు అధికారులకు చైర్మన్ మల్కారెడ్డితో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని అయన తెలిపారు.

## ఇంచార్జి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

**నిజామాబాద్ సిటీ , ఆగస్టు 19 ( ప్రజాగళం)**నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి డి.అనసూయ సీతక్కను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. వారితో కొద్దిసేపు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# కింది స్థాయి నుంచి,ఉన్నత స్థాయికి ఎదిగి,ప్రజలతో మమేకమవుతూ,అధికారులు వృత్తి ధర్మాన్ని నిర్వహి స్తూ పనిచేయడం ఎంతో గర్వకారణం.....

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ వెల్లడి....ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల అసోసియేషన్ ఆధ్వ ర్యంలో,ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు అందుకున్న బోధన్ తహసీల్దార్, పట్టణ సిఐ లకు ఘనంగా సన్మానం....**







**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 19:(ప్రజా గళం)**కింది స్థాయి నుంచి,ఉన్నత స్థాయి అధికారిగా ఎదిగి, ప్రత్యక్షంగా ప్రజలతో మమేకమవుతూ,వాళ్ళ వృత్తి ధర్మాన్ని ఎంతో గొప్పగా నిర్వహించే అధికారులుగా బోధన్ లో పనిచేయడం చాలా గర్వకారణంగా ఉందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని ఇందూర్ హై స్కూల్ ల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోధన్ నుం డి ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు అందుకున్న బోధన్ తహసీల్దార్ విట్టల్ ని,పట్టణ ఎస్ హెచ్ఓ వెంకటనారా యణలను మంగళవారం ప్రైవేట్ పాఠశాలలు,కళాశాల ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని శాలువ కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించా రు. ఈ సందర్భంగా కొడాలి కిషోర్ మాట్లాడుతూ..15 ఆగస్టున ఉత్తమ ఉద్యోగులుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు,పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చేతులు మీదు గా అవార్డులు అందుకోవడం చాలా సంతోషంగ ఉంద ని పేర్కొన్నారు. అలాగే బోధన్ నియోజకవర్గ అభివృద్ధి లో మీ ఇద్దరి పాత్ర చాలా ముఖ్యమైనదని కొనియాడా రు. మరికొందరు వక్తలు మాట్లాడుతూ..గత సంవత్సరం అధిక వర్షాల వల్ల హంగర్గ గ్రామం మునిగిపోవడం అప్పుడు తహసీల్దార్ విట్టల్ చేసినటువంటి కృషి తోపా టు,అందరిని సమన్వయం చేసుకోవడం,ప్రజలకు అధి కారులకు,నాయకులకు వారధిగా నిలవడం అభినంద నీయమని తెలిపారు. పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టి న నాటి నుండి అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో "షీ" టీమ్స్ ద్వారా గాని,ఇతర కార్యక్రమాలు శాంతిభద్రతల విషయంలో అలాగే స్వయంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు సూచనలు చేయడం,నేటి కాలంలో యువత మత్తుకు బానిస కాకుండా ఆంటీ"డ్రగ్స్" కార్యక్రమాలు నిర్వహించడం లో సిఐ వెంకటనారాయన పాత్ర చాలా పెద్దది అని అన్నా రు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య,ట్రస్మ జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్,వివిధ పాఠశాలలు, కళాశాలల డైరెక్టర్స్ హరి కృష్ణ,శ్రీనివాన్,జయప్రకాష్, చక్రవర్తి,మిద్దెల రాజు,కృష్ణ మోహన్,సురేష్,దుష్యంత్, గుర్రం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హ్యుమానిటేరియన్ డే సందర్భంగాహౌ రక్తదాన కార్యక్రమం

**పెద్దపల్లి, ఆగస్టు 19 ( నీఘానేత్రం ప్రతినిధి):**వరల్డ్ హ్యుమానిటేరియన్ డే సందర్భంగాహౌబుధవారంహౌరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి రంగనాయక ఆధ్వర్యంలో కమాన్పూర్ గ్రామానికి చెందిన ఒక నిండు గర్భిణీ (పిడుగు రమ్య)కి ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉండగా, లయన్స్ క్లబ్ పెద్దపెల్లి రంగనాయక అధ్యక్షులు లయన్ లింగాల తిరుపతి రెడ్డి బ్లడ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ తాళ్ల మురళీకృష్ణ రూరల్ డిసి కొమ్ము కరుణాకర్, జ లయన్ వేల్పుల రమేష్ , నల్ల మధుకర్ రెడ్డి , పులిపాక రవీందర్ , అనంతుల లక్ష్మణ్ , వీరబోయిన శ్రీకాంత్ , గణపతి రాజేష్ తదితర లయన్ సభ్యులు పాల్గొన్నారు



# హమ్మయ్య.. ఆ ఉగాండా మహిళకు ఎబోలా నెగెటివ్..!




ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలా పై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉగాండా నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ మహిళలో ఈ వైరస్ లక్షణాలు కనిపించడంతో.. వెంటనే అప్రమత్తమైన వైద్య విభాగం ఆమెకు పరీక్షలు నిర్వహించింది. తాజాగా ఆమెకు నెగెటివ్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావు ధ్రువీకరించారు. "ఎబోలా కట్టడికి ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దు. ప్రభుత్వం, వైద్య విభాగం జారీ చేసే సమాచారంపై మాత్రమే ఆధారపడాలి" అని సూచించారు. ఈ నెల 23న ఉగాండా దేశానికి చెందిన మహిళ ఒకరు కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తుండటంతో.. ఈ మహిళలో ఎబోలాకు సంబంధించి స్వల్ప లక్షణాలు బయటపడ్డాయి. దాంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ు)కి పంపించగా.. తాజాగా ఫలితాల్లో నెగెటివ్ అని తేలింది.

దేశంలో మండుతున్న ఎండలు.. ప్రజలకు జాగ్రత్తలు చెప్పిన ప్రధాని బుండిబుగ్యో ఎబోలాకు రష్యా వ్యాక్సిన్..! ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలా౦ు వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో వెల్లడించారు. దక్షిణాఫ్రికాలోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు 'ఎక్స్'లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు ఎబోలా కొత్త స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది. ఈ మహిళలో ఎబోలాకు సంబంధించి స్వల్ప లక్షణాలు బయటపడ్డాయి. దాంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ు)కి పంపించగా.. తాజాగా ఫలితాల్లో నెగెటివ్ అని తేలింది.

# పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్..!




కాకినాడ: పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్దానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మి నిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూ పించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..

ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి

ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూడీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి.

## పొంచి ఉన్న కరువు పరిస్థితులు..?

గత ఏడాది రికార్డు స్థాయిలో వర్షాలు కురిసాయి. పంటలు సమృద్ధిగా పండాయి. కానీ ఈ ఏడాది అలా పరిస్థితి ఉండదని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రధానంగా పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా మారుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా.. 2026 లో అత్యంత బలమైన ఎల్ నినో పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురిసే అవకాశం కనిపించడం లేదని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వర్షాకాలం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది రైతులకు అత్యంత కష్టతరంగా మారబోతోందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే ముందుగానే ఈ హెచ్చరికలు వచ్చాయి. కానీ ఎల్ నినో ప్రభావం ఈ స్థాయిలో ఉండబోతుంది అని తెలుస్తుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.కొన్ని ప్రాథమిక విశ్లేషణల ప్రకారం ఈ ఏడాది ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అర్థమవుతోంది. ఈ శతాబ్దంలోనే అత్యంత తీవ్రమైన ఉష్ణ మండల వాతావరణం నమోదయ్యే ప్రమాదం ఉంది. రుతుపవనాల గమనాన్ని అస్తవ్యస్తం చేసి.. వర్షాలు పడకుండా చేస్తోందని తెలుస్తోంది. వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రభావం ఉన్న ప్రతిసారి మన దేశంలో వర్షపాతం గణనీయంగా తగ్గుముఖం పట్టింది. అటువంటిది ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఉంటుందని తెలియడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. సుదీర్ఘమైన కరువు కాటకాలకు దారి తీయవచ్చు అని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే నైరుతి రుతుపవనాలను ఎల్ నినో నాశనం చేస్తుందని చెబుతున్నారు. వర్షాలు సరిగ్గా పడక తీవ్ర దుర్భిక్షం ఏర్పడుతుందని.. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గి.. భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని.. రైతాంగం తీవ్ర పెట్టుబడి నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరికలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.మెరికా, ఇరాన్ దేశాల మధ్య నిన్నటిదాకా భీకరమైన యుద్ధం జరిగింది. కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా ఆ యుద్ధం తాత్కాలికంగా వాయిదా పడింది. యుద్ధం వల్ల జరిగే దాడులు విపరీతమైన కాలుష్యానికి కారణమవుతుంటాయి. కాలుష్యం వల్ల వాతావరణంలో అనేక రకాలుగా మార్పులు చోటుచేసుకుంటాయి. వాటి వల్ల కరువు కాటకాలు ఏర్పడుతుంటాయి. రెండవ ప్రపంచ యుద్ధాన్ని తీసుకుంటే.. నాడు అమెరికా వేసిన న్యూక్లియర్ బాంబు వల్ల జపాన్ తీవ్రంగా నష్టపోయింది. ఆ బాంబు వేసిన ప్రాంతంలో ఇప్పటికీ పచ్చ గడ్డి కూడా మొలవడం లేదు. దీనిని బట్టి యుద్ధం లాంటి వైపరీత్యాలు చోటు చేసుకున్నప్పుడు ప్రకృతి ఎంత ప్రభావితమవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇక యుద్ధం తాత్కాలికంగా ముగిసింది అనుకుంటే.. మరో ఉపద్రవం ప్రపంచాన్ని ఇబ్బంది పెడుతోంది. ఈసారి ప్రపంచాన్ని ఆ విధంగా కలవరపెడుతున్న అంశం యుద్ధం కాదు.. మరొకటి కాదు.. అది కరువు.

## ఏపీలో ఫ్రీహోల్డ్ భూములపై కీలక నిర్ణయం..!


రాజమండ్రి, : ఏపీలో ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించింది. ఈ మేరకు నేడే, రేపో ఉత్తర్వులు కూడా వచ్చే అవకాశం ఉ:ది. మిగిలిన భూములకు సంబంధించి త్వరలోనే సమావేశమై చర్చించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. త్వరలోనే ఈ ఫ్రీహోల్డ్ భూముల అంశంపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. భూముల సమస్యలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అమరావతిలోన సచివాలయంలో సమావేశమైంది.. ప్రధానంగా ఫ్రీహోల్డ్ భూములు, 22ఏ, ఈనాం భూముల సమస్యపై చర్చించింది. ఫ్రీహోల్డ్ భూముల అంశంపై సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13.59 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయగా.. వీటిలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించాలనే నిర్ణయానికి వచ్చారు. మిగిలిన 5.74 లక్షల ఎకరాలపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో.. లక్షలమంది రైతులకు ఊరట దక్కింది. ఈ భూముల రిజిస్ట్రేషన్లకు నిబంధనలకు అనుగుణంగా అనుమతించాలని నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు. 2023లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది.. పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూముల్ని 20 ఏళ్లు దాటిన తర్వాత విక్రయించొచ్చని ఫ్రీహోల్డ్ ఆదేశాలు ఇచ్చింది. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని.. కొంతమంది తక్కువ ధరకు పేదల నుంచి భూముల్ని కొనుగోలు చేసి.. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత ఫ్రీహోల్డ్‌గా మార్చుకునే ఆరోపణలు వచ్చాయి.నిబం ధనలకు విరుద్ధంగా లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్‌గా మార్చినట్లు ప్రభుత్వానికి నివేదికలు చేరాయి.

# భూమా మౌనికకు దారేది?



కర్నూలు, : భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదని ఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులు కావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసిన అఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరపున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలా ఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలో పోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డి కూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడా ఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలు ఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజారాజ్యంలో భూమా దంపతులు పనిచేసిన కారణంగా జనసేనలో ఏమైనా అవకాశం సంపాదించి అక్కడ నుంచి పోటీ చేస్తారా అన్నది కూడా మరొక చర్చగా ఉంది. ఏది ఏమైనా భూమా మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం మాత్రం కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్తగా సంచలన కలిగించే అవకాశం ఉంది. అక్క చెల్లెలు ఇద్దరూ సర్దుబాటు రాజకీయంగా ముందుకు సాగుతారా లేక ఎదురు బొదురు నిలిచి పోటీ చేస్తారా, అది కూడా వేరు వేరు పార్టీ నుంచి రాజకీయంగా ముందుకు వస్తారా అన్నది సైతం చూడాల్సి ఉంది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ...!



### శ్రీ 6.3 శాతానికే పరిమితమంటున్న ఏడీబీ

న్యూఢిల్లీ : అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరుగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది.

# చైనాపై 50% అదనపు సుంకాలు విధిస్తా: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి చైనాపై బెదిరింపులకు దిగారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తే చైనాపై 50% వరకు అదనపు సుంకాలు విధిస్తామని ఆయన ప్రకటించారు. ఈ చర్య ద్వారా ఇరాన్ ఆర్థిక వనరులను అడ్డుకోవడం, చైనా వాణిజ్య ఆధిపత్యాన్ని నిరోధించడం అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ చైనా ఇరాన్ నుంచి చమురును ప్రధానంగా కొనుగోలు చేస్తోంది. ఇది ఇరాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి సహాయపడుతున్నందున ఈ హెచ్చరిక జారీ చేయబడింది.

చైనా నుంచి వచ్చే ఉత్పత్తులపై అదనపు పన్నులు విధిస్తానని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగితే, ఈ చర్యలను మరింత కఠినతరం చేస్తామని, 50% పన్ను విధిస్తామని ట్రంప్ అన్నారు. ఇరాన్‌తో చైనా చమురు వాణిజ్యాన్ని నిలిపివేసి, దానికి బదులుగా వెనిజులా నుంచి తక్కువ ధరకు ఇంధనాన్ని అందిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. ఇరాన్ ఆయుధాలను నిల్వ చేసుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. అమెరికాఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని చైనా రాయబార కార్యా లయం ఒక అధికారిక ప్రకటనలో స్పందించింది. తాము యుద్ధంలో ఏ పక్షానికీ ఆయుధాలు అందించడం లేదని కూడా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక శక్తుల మధ్య జరుగుతున్న ఈ పోరాటం ప్రపంచ మార్కెట్‌పై తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది.



Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com